క్లుప్తంగా

అక్రమంగా మోటార్లు ఏర్పాటు చేయొద్దు



ఖానాపురం : గోదావరి జలాల తరలింపులో కాల్వల వెంట అక్రమంగా మోటార్లను ఏర్పాటు చేయొద్దని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) స్మాలన్‌రాజ్ స్పష్టం చేశారు. మండలంలోని దబ్బీర్‌పేట గ్రామ శివారులో గోదావరి జలాల తరలింపును అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పాకాల ఆయకట్టు కింద పూర్తిస్థాయిలో నీరు అందించడానికి గోదావరి జలాలను పాకాలకు తీసుకొస్తామని చెప్పారు. కాల్వల వెంట అక్రమంగా మోటార్లను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ రమేశ్, ఏఈ రమేశ్ బాబు, సిబ్బంది మనోహరస్వామి పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



రాయపర్తి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల అమలును ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, గోవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కొడగాని ఉమ యాదగిరి, మచ్చ రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో భగత్ ఫార్మ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కత్తాల వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్‌గా కొలుగూరి దేవేందర్‌రావు, డైరెక్టర్లుగా కొడిమాల యాకస్వామి, తక్కళ్లపల్లి కరుణాకర్‌రావు, పోతరాజు కరుణాకర్, జంగిలి వెంకటేశ్వర్లు, కొన్కటి రమేశ్, గంద్ర రాజు, నాగెల్లి సుజాత, అటికె జ్యోతి ఎన్నికయ్యారు. అనంతరం కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వచ్చిన ఆదాయం నుంచి ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున కమీషన్ డబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కోరె సుధాకర్, రమేశ్, దేవేందర్, తిరుమలేశ్, ఎల్లయ్య, రమేశ్, కరుణాకర్, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

పరామర్శ



దుగ్గొండి : మండలంలోని మధిర గ్రామానికి చెందిన రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ బందెల సూరయ్య ఈనెల 25న అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. సూరయ్య మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సూరయ్య మృతి బాధాకరమన్నారు. పెద్ది వెంట బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సునికె రాజేశ్వర్‌రావు, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రజనీకర్‌రెడ్డి, సింగతి రాజన్న, కుసుమల్ల శ్రీనివాస్, కాలే రవి పాల్గొన్నారు.

ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావికి చెందిన పేదరాలు దేగల మల్లేశ్వరి కుటుంబానికి విశ్వ ఫౌండేషన్-అగ్నిహోత్ర టీమ్ ప్రతినిధి సింగిరెడ్డి కుమారస్వామి రూ.2500 నగదును మందపల్లి ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం కర్ణకంటి రామ్మూర్తి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. మల్లేశ్వరి భర్త చనిపోగా పేదరికంలో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసి సాయం అందించినట్లు కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు కన్నబోయిన ఒదేలు, యాదగిరి, రాజేశ్ పాల్గొన్నారు.

నివాళి

వర్ధన్నపేట : పట్టణానికి చెందిన కొండేటి కొమురయ్య (70) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి బీజేపీ అనుబంధ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



రాయపర్తి : ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు



చెన్నారావుపేట : పాపయ్యపేటలో..

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తరగతులు బోధించిన అనుభవాన్ని వివరించారు. హెచ్‌ఎంగా రుత్విక, ఎంఈఓగా స్ఫూర్తి, డీఈఓగా సంతోశ్ వ్యవహరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అభినందించారు.

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట హైస్కూల్‌లో హెచ్‌ఎంగా దిలీప్, డీఈఓగా నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయులుగా శ్రీకర్, కిట్టు, ఉపాధ్యాయులుగా పద్మావతి, శరణ్య, స్వాతి, అశ్విని, సరిత, అంజలి, విష్ణు, రాకేశ్, లక్ష్మణ్, గీతాంజలి, సిద్దార్థ, అటెండర్‌గా అన్వేశ్ వ్యవహరించారు. విద్యార్థులను పాధ్యాయులు అభినందించారు.

సెయింట్ థెరిస్సా స్కూల్‌లో..

నెక్కొండ : మండలంలోని సెయింట్ థెరిస్సా స్కూల్‌లో డీఈఓగా మాలోతు ప్రదీప్‌కుమార్, ఎంఈఓగా జీవన్‌కుమార్, హెచ్‌ఎంగా బాదావతు చందన, కరస్పాండెంట్‌గా ఆకుతోట నిఖిత, ఉపాధ్యాయులుగా కొందరు విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్లా యాకూబ్‌రెడ్డి, డైరెక్టర్ మమత, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండలో..

రవిచంద్ర హైస్కూల్‌లో..

సంగెం : మండల కేంద్రంలోని రవిచంద్ర హైస్కూల్‌లో ఆర్జేడీగా ఎన్.సాంసన్, డీఈఓగా ఎన్.సిరి, డిప్యూటీ డీఈఓగా జైచరణ్, ఎంఈఓగా టి.నిఖిత, ప్రిన్సిపాల్‌గా రిషిత, ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా చీఫ్ అడ్వైజర్ కాసం చంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు రవీందర్ పాల్గొన్నారు.



సంగెంలో..

కారుణ్యజ్యోతి హైస్కూల్‌లో..

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి హైస్కూల్‌లో డీఈఓగా రక్కిరెడ్డి సిరి, ఎంఈఓగా కందుకూరి శివాజీ, నోడల్ ఆఫీసర్‌గా ఫనిలాష్య, ప్రిన్సిపాల్‌గా ఆల్ల వైష్ణవి, కరస్పాండెంట్‌గా లడే పవన్ కల్యాణ్ వ్యవహరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ మేరీ ఉషారాణి మాట్లాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియాదాసు, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు సాంబమూర్తి, అజయ్‌కుమార్, రాజేందర్, రాజ్‌సాహెబ్ పాల్గొన్నారు.

పల్స్‌పోలియో వ్యాక్సిన్ వేయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సరోజ

చెన్నారావుపేట : ఐదేళ్లలోపు బాలలందరికీ పల్స్‌పోలియో వ్యాక్సిన్ వేయించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు సరోజ చెప్పారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి, బూత్ లెవల్ వ్యాక్సినేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడారు. మార్చి 3 నుంచి మూడ్రోజుల పాటు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో ఐదేళ్లలోపు బాలలు 2123 మంది ఉన్నారని చెప్పారు. అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు, సిబ్బంది

వ్యక్తిగత పరిశుభ్రత కీలకం

ఆరోగ్య పరిరక్షణలో వ్యక్తిగత పరిశుభ్రత కీలకమని స్థానిక వైద్యురాలు సరోజ తెలిపారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. 74 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి 34 మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామేల్, సిబ్బంది లింగమూర్తి, సురేందర్, పుష్పలత, ఆశ కార్యకర్తలు వసుమతి, మాధవి, అనిత, శ్రీలత పాల్గొన్నారు.

పోస్ట్‌మాస్టర్‌గా రత్నమాల



నెక్కొండ : స్థానిక పోస్ట్‌మాస్టర్‌గా ఆసం రత్నమాల మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన తౌశిక్ అహ్మద్ వరంగల్ హెడ్ పోస్టాఫీస్‌కు బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నుంచి రత్నమాల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వినియోగదారులు పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను, పోస్టల్ సేవలను పొందాలని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేసి సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.

ఎస్సైగా నరేశ్ బాధ్యతల స్వీకరణ



సంగెం : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా ఎల్.నరేశ్ మంగళవారం రాత్రి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై ఎం.భరత్ జనగామకు బదిలీ కాగా వీఆర్‌లో ఉన్న నరేశ్‌ను మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఎస్సై నరేశ్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైగా వెంకన్న



పర్వతగిరి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా గుగులోతు వెంకన్న ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై వీరభద్రరావు కమలాపూర్‌కు బదిలీ కాగా మిల్స్ కాలనీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకన్న ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



తేదీలను ప్రకటిస్తున్న వీరస్వామి, తదితరులు

పర్వతగిరి : మండల కేంద్రంలో తలపెట్టిన శ్రీకంఠ మహేశ్వర సురమాంబ సమేత ఎల్లమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తీగల వీరస్వామిగౌడ్ కోరారు. కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన తేదీలను మంగళవారం ఖరారు చేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడారు. ఏప్రిల్ 15న మాలధారణ, పటం కథ, 16న రెండో కథ, 17న సురమాంబ కథ, 18న గ్రామ దేవతల తోరణాలు, 19న దేవతల ఊరేగింపు, 20న హోమం, 21న విగ్రహ ప్రతిష్ఠాపన, 22న బోనాలు, 23న బలిదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు జనార్దన్, గ్రామ అధ్యక్షుడు పుల్లూరు సారయ్య, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్, ఉపాధ్యక్షుడు రంగు కుమారస్వామి, దొనికని దయాకర్, ప్రధాన కార్యదర్శి చీకటి యాకయ్య, సభ్యులు ముంజ శ్రావణ్, జనగం శ్రీనివాస్, పంజాల మహేశ్, బత్తిని రాజు, పెద్ద రాజు, సరకొల్లు, దొనికెని కొమురయ్య, రాజు, మహేశ్, రాజేశ్, కక్కెర్ల హైలయ్య పాల్గొన్నారు.

'దళితబంధు పథకాన్ని కొనసాగించాలి'

రాయపర్తి : గత ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకాన్ని కొనసాగించాలని దళిత సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నప్పటికీ దళితబంధు పథకాన్ని నిలిపేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని కొనసాగించకపోతే ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు.

బడుగుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

పర్వతగిరి : బడుగుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వాగ్దానాలు అమలు కాలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందేలా రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు చేపట్టనుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, సీనియర్ నాయకులు రాఘవులు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, పూర్ణచందర్, సీనియర్ నాయకులు మాధవరావు, గోపనపల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ బొట్ల వీరస్వామి, జంగా సాంబయ్య, కొండయ్య, సతీశ్‌రావు, చింతకుంట్ల మల్లికార్జున్, భాస్కర్‌నాయక్, బొట్ల వెంకటేశ్వర్లు, కనకరాజు, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

సీపీ నిర్ణయం హర్షణీయం

ఆత్మకూరు : బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి హింసించిన ఆత్మకూరు ఎస్సై ప్రసాద్‌ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవడం హర్షణీయమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సైను సస్పెండ్ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కాగా బుధవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాను విరమిస్తున్నట్లు ధర్మారెడ్డి తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న హెచ్‌ఎం రాజమౌళి

నర్సంపేట : విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టణంలోని హనుమాన్ దేవల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కోరె రాజమౌళి తెలిపారు. ఆ స్కూల్‌లోని 3, 4వ తరగతుల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఎక్కాల (టేబుల్స్) పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాజమౌళి మాట్లాడారు. విద్యార్థులు పుస్తకాలను వినియోగించుకోవాలని సూచించారు. మదర్ థెరిస్సా, మహాత్మ గాంధీ, గురజాడ అప్పారావు, జయప్రకాశ్ నారాయణ్, జేడీ లక్ష్మీనారాయణ, తదితరులు అనేక సేవలు అందించి ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, కార్యదర్శి కోట డేవిడ్, కోశాధికారి నాగెల్లి సారంగం, కన్వీనర్ కాసుల వెంకటాచారి, ఎస్‌జీటీ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుడి చేయూత



వాగ్దేవి కళాశాల విద్యార్థులతో బాలకిశోర్‌రెడ్డి

గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి హనుమకొండలోని నయీంనగర్ ప్రాంతానికి చెందిన వాగ్దేవి కళాశాల విద్యార్థులకు పినాకిల్-2024 కార్యక్రమ నిర్వహణ కోసం మంగళవారం రూ.1.50 లక్షల సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ఆయనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్ సూపరింటెండెంట్, డీఓ

సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి (28వ తేదీ) నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ సునీల్‌రెడ్డి, డిపార్ట్‌మెంటల్ అధికారి భద్రొద్దీన్ తెలిపారు. కళాశాల ఆవరణలో మంగళవారం విద్యార్థుల సిట్టింగ్ ఏర్పాట్లను వారు పర్యవేక్షించి మాట్లాడారు. నేడు కళాశాలలోని సెంటర్‌లో ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి గవిచర్ల మోడల్ స్కూల్ నుంచి 246 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. అలాగే 29న ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 188 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారని చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయానికి గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని చెప్పారు. ఏఎస్సై సీతారాములు మాట్లాడుతూ పరీక్షల సమయంలో కళాశాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహిస్తామన్నారు. పరీక్షల సందర్భంగా మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని చెప్పారు. కళాశాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

విద్యుత్ భారం తగ్గించడమే ధ్యేయం



పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రమేశ్, సిబ్బంది

నర్సంపేట : సామాన్యులకు విద్యుత్ భారం తగ్గించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని అమలు చేస్తోందని స్థానిక పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ తెలిపారు. ఆ పథకం వాల్‌పోస్టర్లను స్థానిక పోస్టాఫీస్‌లో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడారు. కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు సహజ వనరుల వినియోగాన్ని విస్తరించి సామాన్యులపై విద్యుత్ చార్జీల భారం తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. గృహ అవసరాలకు సంబంధించి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రజలు ఇళ్లపై సోలార్ ప్లేట్స్‌ని అమర్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల వరకు సబ్సిడీ ఇవ్వనుందని చెప్పారు. వివరాల కోసం పోస్టల్ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రజలు వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సబ్ పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్ రాజన్, మెయిన్ ఓవర్సర్స్ అశోక్, వీరభద్రయ్య, ఎంటీఎస్ సురేశ్, సంపత్‌కుమార్, అనూష, శ్రీకాంత్, కృష్ణకిశోర్, నాగేందర్, రాజేందర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు వినియోగించుకోవాలి



దుగ్గొండి : మాట్లాడుతున్న రమేశ్‌బాబు




సంగెం : విద్యార్థులతో రమేశ్, తదితరులు

దుగ్గొండి : విద్యార్థులు రోటరీ క్లబ్ సేవలను వినియోగించుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు మామిడాల రమేశ్‌బాబు సూచించారు. ఆ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని తొగర్రాయిలోని ప్రాథమిక స్కూల్ విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగ్‌లు, షూ, పెన్నులు అందజేసి మాట్లాడారు. అనంతుల సౌమ్య-అన్వేశ్ దంపతుల కుమారుడు అయాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రూ.25 వేల విలువైన స్కూల్ బ్యాగులు, షూ, పెన్నులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లయ్య, క్లబ్ మాజీ అధ్యక్షుడు బ్రహ్మదేవర ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ అనంతుల కుమారస్వామి, ఉపాధ్యాయులు నాగేశ్వరాచారి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వరంగల్‌కు చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువైన స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనందరావు, అనంతుల కుమారస్వామి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మేరుగు మల్లేశం, గూడ కుమారస్వామి, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు కక్కెర్ల వీరస్వామి, నాయకులు వేల్పుల కుమారస్వామి, పెండ్లి రమేశ్, పరికి మోహన్, మహేందర్, యాకయ్య, దయాకర్, లక్క రాజు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

'రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలవాలి'



మాట్లాడుతున్న కంభంపాటి ప్రతాప్

నర్సంపేట : దేశ ప్రగతి కోసం ఎన్నికల్లో బీజేపీ గెలవాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి ప్రతాప్, యాత్ర ప్రముఖ్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో విజయసంకల్ప యాత్ర విజయవంతం కోసం మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం విజయసంకల్ప యాత్ర చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో యాత్ర మంగళవారిపేట వద్ద మొదలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జ్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్‌కుమార్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, కౌన్సిలర్లు రాజుయాదవ్, కవిత వీరన్న, శీలం రాంబాబు, మినుముల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, శివరాం, సీనియర్ నాయకులు రవీందర్, సప్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సంగెం: విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. రేపు (29న) పరకాలలో జరగనున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని సూచించారు.

సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి

ఆత్మకూరు : రుణాలు తీసుకున్న రైతులు తిరిగి సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆత్మకూరు డీసీసీ బ్యాంకు పరిధిలోని సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా 2 లక్షల పైగా రుణాలు పొందిన రైతులు వడ్డీలు చెల్లిస్తే రుణమాఫీకి అర్హులు అయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు సత్వరమే చెల్లించి తమ రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. అధ్యక్షులు, కార్యదర్శులు రైతుల వద్ద నుంచి రుణాలు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ హరిత, బ్యాంక్ మేనేజర్ శ్వేత, సూపర్ వైజర్ రాజేష్, శాయంపేట చైర్మన్ శరత్‌బాబు, సంఘం కార్యదర్శులు ఓం ప్రకాశ్, రాజమోహన్, లక్ష్మయ్య, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.